షియోమీ బడ్జెట్ 5జీ ఫోన్ ప్రారంభ ధర రూ.9,999

హైదరాబాద్, జనవరి 8: చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీ.. దేశీయ మార్కెట్లోకి చౌక ధరకలిగిన 5జీ స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెడ్మీ నోట్ 14 సిరీస్‌లో భాగంగా విడుదల చేసిన ఈ స్మార్ట్‌ఫోన్ రూ.9,999 ప్రారంభ ధర కాగా, గరిష్ఠంగా రూ.11,999కి లభించనున్నది. 6.88 ఇంచుల హెచ్‌డీ-డాట్ డ్రాప్ డిస్‌ప్లేతో తయారైన ఈ స్మార్ట్‌ఫోన్ స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 2 5జీ ప్రాసెసర్, 12 జీబీ ర్యామ్, 50 మెగాపిక్సెల్ ఏఐ డ్యూయల్ కెమెరా సిస్టమ్, 5160 మెగావాట్ల బ్యాటరీ, 128 జీబీ మెమొరీని 1 టీబీకి పెంచుకునే విధంగా తయారు చేసింది.

జీఎమ్మార్ గ్రూపు ఖాతాల్లోకి 6,300 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 8: అబుధాబికి చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ ఏడీఐఏ నుంచి రూ.6,300 కోట్ల నిధులు అందాయని జీఎమ్మార్ గ్రూపు ప్రకటించింది. దీంతో జీఎమ్మార్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ రుణాలు తీరనున్నాయని పేర్కొంది. గతేడాది అక్టోబర్‌లో జీఎమ్మార్ గ్రూపులో రూ.6,300 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈ పెట్టుబడులకు సమానమైన ఆప్షనలీ కన్వర్టబుల్ డిబెంచర్లను జారీ చేసింది. జీఎం రావు ఆధ్వర్యంలో నడుస్తున్న జీఈపీఎల్..జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్ ప్రమోటర్ కావడం విశేషం. ప్రస్తుతం జీఎమ్మార్ గ్రూపు..ఢిల్లీ, హైదరాబాద్, గోవా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాల్లో విమానాశ్రయాలను నిర్వహిస్తున్నది.

జీఎమ్మార్ చేతికి బర్డ్ ఢిల్లీ జనరల్

బర్డ్ ఢిల్లీ జనరల్ ఏవియేషన్ సర్వీసెస్‌లో మెజార్టీ వాటాను కొనుగోలు చేయబోతున్నది జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్. విమానాశ్రయ అనుబంధ సేవలను మరింత విస్తరించడానికి బర్డ్ ఢిల్లీలో 50 శాతం వాటాను కొనుగోలు చేయడానికి రూ.15.02 కోట్ల నిధులు వెచ్చించబోతున్నది సంస్థ. ఈ విషయాన్ని సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది.

ఇంటర్నేషనల్ టికెట్లపై విడుతలవారిగా చెల్లింపులు

మేక్‌మైట్రిప్ ప్రత్యేక ఆఫర్

న్యూఢిల్లీ, జనవరి 8: రవాణా సదుపాయాలు సమకూరుస్తున్న మేక్‌మైట్రిప్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి వినూత్న ఆఫర్‌ను తెరపైకి తీసుకొచ్చింది. అంతర్జాతీయ ప్రయాణికులను ఆకట్టుకోవడంలో భాగంగా తమ ముందస్తు విమాన టికెట్ బుకింగ్ చేసుకున్నవారు ఒకేసారి చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని, విడతలవారీగా చెల్లిస్తే సరిపోతున్నదని వెల్లడించింది. ముందస్తు బుకింగ్ చేసుకున్న సమయంలో విమాన టికెట్ చార్జిలో 10 శాతం నుంచి 40 శాతం మధ్యలో చెల్లిస్తే సరిపోతున్నదని, మిగతాది ప్రయాణానికంటే ముందు లేదా బుకింగ్ చేసుకున్న నాటినుంచి 45 రోజులు ఏది ముందు వస్తే ఆ రోజు చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. ఈ ఆఫర్‌ను ఎంచుకున్నవారు ఎలాంటి అదనపు చెల్లింపులు జరుపాల్సిన అవసరం లేదని పేర్కొంది. విమానయాన రంగంలో ఇలాంటి ఫీచర్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారని, ప్రయాణికులు తమ అంతర్జాతీయ రూట్లకోసం ఒకేసారి చెల్లింపులు జరుపాల్సి వస్తుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీరికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ స్కీంను ప్రవేశపెట్టినట్లు మేక్‌మైట్రిప్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి సౌజన్య శ్రీవాత్సవ తెలిపారు. ముఖ్యంగా అతిపెద్ద కుటుంబాలు లేదా గ్రూపులు తమ అంతర్జాతీయ బుకింగ్‌లపై ఒకేసారి మొత్తం చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కొత్త స్కీంతో వీరికి ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు. ఎక్కువ మంది భారతీయులను అంతర్జాతీయ విమానాల బుకింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ స్కీంనకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించిందని, ఒంటరిగా, జంటలు, కుటుంబాలు అంతర్జాతీయ రూట్లలో ప్రయాణించేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదన్నారు.

సింగరేణికి 'స్పెషల్ క్యాంపెన్ 4.0' పురస్కారం

హైదరాబాద్, జనవరి 8 (నమస్తే తెలంగాణ) : పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ అత్యధికంగా పరిసరాలను శుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ సంస్థకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం నిర్వహించిన 'స్పెషల్ క్యాంపెన్ 4.0' పురస్కారం వరించింది. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్‌కు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి ఈ అవార్డును అందజేశారు. 2024 అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 31 వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు.

మార్కెట్లను ముంచిన జీడీపీ

తీవ్ర ఊగిసలాటల మధ్య నష్టపోయిన సూచీలు

ముంబై, జనవరి 8: దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ నాలుగేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోనున్నదని కేంద్ర ప్రభుత్వం అంచనాలను విడుదల చేయడం మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. తీవ్ర ఊగిసలాటల మధ్య కొనసాగిన సూచీలు చివరకు నష్టాల్లో ముగిశాయి. కార్పొరేట్ల మూడో త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు కూడా ప్రారంభంకానుండటం కూడా మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. వీటికి తోడు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధుల ఉపసంహరణ కొనసాగుతుండటం, రూపాయి మరింత బలహీనపడటం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 50.62 పాయింట్లు కోల్పోయి 78,148.49 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 18.95 పాయింట్లు కోల్పోయి 23,688.95 వద్ద నిలిచింది. దేశ ఆర్థిక వ్యవస్థ నెమ్మదించనుండటం, క్యూ3లో కార్పొరేట్లు నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటం మార్కెట్లో తీవ్ర ఆటుపోటులకు లోనయ్యాయని, చివర్లో బ్లూచిప్ సంస్థల నుంచి లభించిన మద్దతుతో భారీ నష్టాల నుంచి కోలుకున్నాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. అమెరికా బాండ్ ఈల్డ్‌లు పెరుగుతుండటం, ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించే అవకాశాలు సన్నగిల్లడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. 30 షేర్ల ఇండెక్స్‌లో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. కానీ, టీసీఎస్, రిలయన్స్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్, మారుతి లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.12 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.08 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే కన్జ్యూమర్ డ్యూరబుల్ 1.86 శాతం నష్టపోగా, క్యాపిటల్ గూడ్స్ 1.34 శాతం, సర్వీసెస్ 1.26 శాతం, పవర్ 1.17 శాతం, యుటిలిటీ రంగ షేర్లు కుదేలవగా..ఎనర్జీ, ఐటీ, ఆయిల్‌అండ్ గ్యాస్, రియల్టీ, టెక్, ఐటీ రంగ సూచీలు లాభాల్లో ముగిశాయి.

స్టాండర్డ్ గ్లాస్ ఐపీవో 182 రెట్ల బిడ్డింగ్‌లు

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపీవోకి అపూర్వ స్పందన లభించింది. సంస్థ జారీ చేసిన షేర్ల కంటే 182.57 రెట్ల అధిక బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. రూ.410 కోట్ల నిధుల సేకరణకు సంబంధించి సంస్థ జారీ చేసిన 2,08,29,567 షేర్లకుగాను 3,80,27,59,991 షేర్ల బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ విభాగం నుంచి అత్యధికంగా 327 రెట్ల సబ్‌స్క్రిప్షన్ కాగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ 275 రెట్లు, రిటైల్ విభాగం 64 రెట్లు అధికంగా బిడ్లు వచ్చాయి. సోమవారం ప్రారంభమైన ఈ వాటా విక్రయం బుధవారం ముగిసింది. ఇష్యూ సైజ్ రూ.133-140 మధ్యలో నిర్ణయించింది.

రూపాయి కకావికలం

రూపాయి కకావికలమైంది. వరుసగా రెండో రోజు బుధవారం ఒకేరోజు 17 పైసలు పడిపోయి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.91కి పడిపోయింది. అమెరికా కరెన్సీ డాలర్ మరింత బలోపేతం కావడం, క్రూడాయిల్ ధరలు భగ్గుమండటం వల్లనే రూపాయి భారీగా పతనమైంది.

హైదరాబాద్‌లో బ్రిగ్రేడ్ కమర్షియల్ ప్రాజెక్టు

హైదరాబాద్, జనవరి 8:రియల్టీ సంస్థ బ్రిగ్రేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ హైదరాబాద్‌లో హౌజింగ్, కమర్షియల్ ప్రాజెక్టును నిర్మించబోతున్నది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో పది ఎకరాల స్థలంలో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టు వచ్చే నాలుగేండ్లలో పూర్తికానున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ మైసోర్ తెలిపారు. 45 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో 25 లక్షల చదరపు అడుగుల్లో లగ్జరీ హోమ్స్‌ను, 20 లక్షల చదరపు అడుగుల్లో కమర్షియల్ టవర్, 6 లక్షల చదరపు అడుగుల్లో మాల్, 10 లక్షల చదరపు అడుగుల్లో ఆఫీస్ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

పసిడి దిగుమతుల్లో కోత

న్యూఢిల్లీ, జనవరి 8: పసిడి దిగుమతుల డాటాను కేంద్ర ప్రభుత్వం సవరించింది. నవంబర్ నెలలో 5 బిలియన్ డాలర్ల బంగారం మాత్రమే దిగుమతైందని వెల్లడించింది. గతంలో 9.84 బిలియన్ డాలర్లు అయినట్లు తెలిపింది. ఇన్‌బౌండ్ షిప్‌మెంట్‌లో డబుల్ అకౌంటింగ్‌ను సరిచేయడం వల్లనే దిగుమతులు తగ్గాయని కేంద్ర వాణిజ్యమంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. అలాగే ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ఎనిమిది నెలల్లో దిగుమతులు కూడా 11.7 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు తెలిపింది.

బిగ్'సి'లో సంక్రాంతి ఆఫర్లు

హైదరాబాద్, జనవరి 6: ప్రముఖ మొబైల్ రిటైల్ దిగ్గజం బిగ్'సి'.. సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, సీఎండీ బాలు చౌదరి మాట్లాడుతూ.. ఈ సంక్రాంతి సందర్భంగా ప్రతి మొబైల్ కొనుగోలుపై రూ.10 వేల వరకు మొబైల్ ప్రొటెక్షన్‌తోపాటు రూ.5,999 విలువైన స్మార్ట్‌వాచ్, రూ.1,799 విలువైన ఎయిర్‌బడ్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇటీవల మార్కెట్లోకి వచ్చిన ఒప్పో రెనో 13 మొబైల్ కొనుగోళ్లపై రూ.7,990 విలువ కలిగిన స్విస్ మిలిటరీ స్పీకర్‌తోపాటు ఏడాదిపాటు మొబైల్ ప్రొటెక్షన్, రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

- స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై రూ.15 వేల వరకు తక్షణ క్యాష్ బ్యాక్
- బ్రాండెడ్ యాక్సెసరీస్‌పై 51 శాతం డిస్కౌంట్
- వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండానే మొబైల్ కొనుగోలు అవకాశం
- ఐఫోన్ మొబైల్‌పై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- వివో-ఒప్పో మొబైళ్ల కొనుగోలుపై 10 శాతం వరకు క్యాష్‌బ్యాక్
- వన్‌ప్లస్, రియల్‌మీ మొబైళ్లపై రూ.3 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- ఎంఐ మొబైళ్లపై రూ.5 వేల వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్
- ఏటీఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండా మొబైళ్లు, స్మార్ట్‌టీవీ, ల్యాప్‌టాప్, ఏసీలను కొనుగోలు చేయవచ్చును.

స్టాంప్ డ్యూటీ చార్జీలు రూ. 173 కోట్లు విడుదల

- అభివృద్ధి పనులకు వీటినిఖర్చు చేయొద్దని ప్రభుత్వం షరతు
- వేతనాలు, కరెంట్ బిల్లులు మాత్రమే చెల్లించాలని ఉత్తర్వులు

వరంగల్, జనవరి 8: రిజిస్ట్రేషన్ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న స్టాంప్ డ్యూటీ చార్జీలు వచ్చేశాయ్. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో రిజిస్ట్రేషన్ శాఖలో జరిగే ప్రతి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీలో గ్రేటర్ కార్పొరేషన్‌కు కొంత శాతం చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ప్రతి మూడు నెలలు ఒకసారి రిజిస్ట్రేషన్ శాఖ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ లెక్కకట్టి ట్రెజరీలో జమ చేసేవారు. ఇవి ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. అయితే వారం రోజుల క్రితం పెండింగ్‌లో ఉన్న రూ. 173 కోట్లు రిజిస్ట్రేషన్ శాఖ విడుదల చేసింది. ఈ నిధులను నగర అభివృద్ధి పనులకు ఖర్చు చేసే పరిస్థితులు లేవు. ఆ నిధుల ఖర్చుపై ప్రభుత్వం ప్రత్యేక గైడ్ లైన్స్ విడుదల చేసింది.

జీతాలు, కరెంట్ బిల్లులకే..

గ్రేటర్ కార్పొరేషన్‌కు స్టాంప్ డ్యూటీ చార్జీల పేరిట పెద్ద మొత్తంలో వచ్చిన నిధులను నగర అభివృద్ధి పనులకు వినియోగించుకునే అవకాశం లేదు. ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం కార్మికులు, ఉద్యోగుల వేతనాలు, కరెంట్ బిల్లులు మాత్రమే చెల్లించాలి. జీఎస్టీ, ఐటీ పన్నులు చెల్లించేందుకు ఈ నిధులను వినియోగించాల్సి ఉంది. ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో వచ్చిన పెండింగ్ స్టాంప్ డ్యూటీ చార్జీలను నగరాభివృద్ధికి దోహద పడతాయన్న పాలకవర్గం ఆశలు గల్లంతయ్యాయి.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి: సీపీ అంబర్ కిశోర్ ఝా

పోలీసులకు సూచనలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

నర్సంపేట, జనవరి 8: ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని నర్సంపేట ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీకి డివిజన్ పోలీసులు ఘన స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఏసీపీ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా గతంలో ఏసీపీ ఆధ్వర్యంలో జరిగిన కేసుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు తీరును ఏసీపీని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల రికార్డులు పరిశీలించారు. మావోయిస్టు ప్రాబల్యంపై ఆరా తీశారు. అనంతరం డివిజన్ పోలీస్ అధికారులతో కలిసి పోలీస్ కమిషనర్ ఏసీపీ కార్యాలయ ఆవరణలో మొక్క నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఈస్టిజోన్ డీసీపీ రవీందర్, ట్రైనీ ఐపీఎస్ ఆఫీసర్ మనన్‌భట్, నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, నర్సంపేట టౌన్, నెక్కొండ, దుగ్గొండి సర్కిల్ సీఐలు రమణమూర్తి, చంద్రమోహన్, సాయిరమణ, ఎస్సైలు గూడ అరుణ్‌కుమార్, రవికుమార్, మహేందర్, గోవర్ధన్, రాజేశ్‌రెడ్డి, రఘుపతి పాల్గొన్నారు.

ఓరుగల్లు సాహితీవేత్తలకు కళా పురస్కారాలు

అవార్డు అందుకుంటున్న నాగరాజు

పోచమ్మమైదాన్, జనవరి 8: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవం సందర్భంగా ఓరుగల్లుకు చెందిన ఇద్దరు సాహితీవేత్తలకు కళా పురస్కారాలు అందజేశారు. కరీంనగర్‌లోని కళాభారతి ఆడిటోరియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పౌరాణిక, సాంఘిక, సాహితీ సంస్థల్లో విశిష్ట సేవలందించిన కాశీ బుగ్గ ప్రాంతానికి చెందిన జూలూరి నాగరాజు గౌడ్ కు యువ కళా పురస్కారం, వరంగల్ పాపయ్యపేటకు చెందిన గూడూరు బాలాజీకి జీవిత సాఫల్య పురస్కారాన్ని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ సునీల్‌రావు, కుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

మహిళా దొంగల ముఠా అరెస్టు

నయీంనగర్, జనవరి 8 : కొన్ని నెలలుగా దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను కేయూ సీ, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. కేయూ పోలీసు స్టేషన్‌లో ఏసీపీ దేవేందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. వరంగల్ శివనగర్‌కు చెందిన కడమంచి లచ్చమ్మ తన ఇద్దరు కోడళ్లు తూర్పాటి రాజేమేరి, పర్వతం కనకలక్ష్మితో కలిసి ఇనుప సామాన్లు ఏరుకొని వాటిని అమ్మి జీవిస్తుండేవారు. అయితే వారికి వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో తాళం వేసిన ఇళ్ల ను టార్గెట్ చేసి దొంగతనాలను పాల్పడేవారు. విజయనగర్, గోపాలపురం, భీమారం ప్రాంతా ల్లో పలు దొంగతనాలు చేశారు. డిసెంబర్‌లో విజయనగర్ కాలనీకి చెందిన సయ్యద్ ఆసిఫ్ ఇంటి తాళం పగులకొట్టి 17.5 తులాల ఆభరణాలు దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేర కు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో దొంగలు భీమారం వద్ద ఉన్నారని గుర్తించి అరెస్టు చేసి, వారి నుంచి రూ.8లక్షలు విలువైన 17.5 తులాల ఆభరణాలు రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన సీఐలు రవికుమార్, బాలాజీ వరప్రసాద్, ఎస్సై లు రవీందర్, శ్రీకాంత్, సిబ్బంది సల్మాన్ పా షా, నర్సింగ్‌రావు, రవిప్రసాద్, జితేందర్, శివకుమార్, నసీమ్, అహ్మద్, మధుకర్, చంద్రశేఖర్, రాము లు, వెంకన్నను ఏసీపీ అభినందించారు.

12న పాకాలలో బర్డ్‌వాక్

ఖానాపురం, జనవరి 8: పాకాలలో ఈనెల 12న బర్డ్‌వాక్ నిర్వహించనున్నట్లు ఔల్స్ జిల్లా బాధ్యుడు నాగేశ్వర్‌రావు తెలిపారు. బర్డ్‌వాక్‌లో పాల్గొనే వారు ఈ నెల 10లోగా 88554 9900, 996333816, 8328026266 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎంట్రీ ఫీజు ఒక్కొక్కరికి రూ. 1000, జంటకు రూ. 1500, పిల్లలకు రూ. 500 చెల్లించాలని సూచించారు. వీరికి ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాకాలలో బర్డ్‌వాక్ ఉంటుందన్నారు. అదేవిధంగా బర్డ్‌వాక్‌లో పాల్గొనే వారికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్, లంచ్‌తోపాటు వరంగల్ నుంచి పాకాల, తిరిగి హనుమకొండ వరకు రవాణా సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు.

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,6.30PM
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.00,6.00
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,8.20PM	AAA ఎఎఎ - అమీర్‌పేట్ 1.05,4.35,10.15
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 4.55PM	లక్ష్మీకళ - మూసాపేట్ 9.30PM
PVR గలేరియా - పంజాగుట్ట 4.40PM	ఎంక్యూబ్ - అత్తాపూర్ 7.20PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.45PM	బినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,4.25,7.30PM
టిఎన్ఆర్ - కొంపల్లి 4.55M	ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30,7.25,10.30PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 12.00,2.30PM	ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,7.25PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 7.30PM	సినీప్లానెట్ - కొంపల్లి 10.25PM
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 12.30PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 4.00PM	బినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.30PM
AMB గచ్చిబౌలి 10.15,1.15,7.40,10.30	జెపి ఎ/సి - చందానగర్ 10.20,7.30PM

GLOBAL GLOBAL CINEMAS

ప్రైవేట్‌కు దీటుగా విద్యాబోధన : రేవూరి

స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి, ఎంపీ కావ్య

ఖిలావరంగల్, జనవరి 8: ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన అందిస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ బొల్లికుంట జడ్పీహెచ్ఎస్‌లో నిర్మించిన నూతన భవనాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి రేవూరి ప్రారంభించారు. అలాగే, నెహ్రూ యువకేంద్ర, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళా శాలలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎంపీ కావ్య, ఎమ్మెల్యే రేవూరి ముఖ్య అతి థులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. మత్తు పదార్థాల వినియో గం, సరఫరా, అక్రమ రవాణా, విక్రయాల నివారణకు ప్రభుత్వం క ట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని వారు. డీన్ శర్మ, నార్కోటిక్స్ సీఐలు రవీందర్, సురేశ్, డీఆర్వో విజయలక్ష్మి పాల్గొన్నారు.

టెస్కో డీఎంఈగా బొట్టు వెంకటేశ్వర్లు

పోచమ్మమైదాన్, జనవరి 8: జిల్లా టెస్కో డీఎంఈగా బొట్టు వెంకటేశ్వర్లును నియమించారు. ఈ మేరకు టెస్కో రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చేనేత సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు.

పట్టుబడిన నిషేధిత ఔషధాలు

వరంగల్ చౌరస్తా, జనవరి 8: డ్రగ్ కంట్రోల్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ప్రభుత్వ నిషేధిత ఔషధాలు పట్టుబడ్డాయి. బుధవారం జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ కుమార్, డ్రగ్ కంట్రోల్ పోలీస్ టీం ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారు. గుడ్ హెల్త్ ఫార్మసీలో నిషేధిత మందులను గుర్తించడంతో పాటు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే ఔషధాలు విక్రయిస్తున్నట్లు తెలుసుకొని షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని ఇంతేజార్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ సురేశ్, ఆర్ఐ శివకేశవులు, ఆర్ఎస్సై పూర్ణ పాల్గొన్నారు.

జ్యుడీషియల్ విచారణ జరిపించాలి'

ఖిలావరంగల్, జనవరి 8: అజంజాహి మిల్లు భూముల అవకతవకలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిపించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ కూరపాటి వెంకట్‌నారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ సత్యశారదను కలిసి వినతిపత్రం అందజేశారు. పుల్లూరు సుధాకర్, సోమ రామ్మూర్తి, వీరమల్ల బాబురావు, కొండ్రెడ్డి మల్లారెడ్డి, పెండ్లి ఉపేందర్‌రెడ్డి, ఎండీ బాసు, చందుపట్ల శ్రీలతారెడ్డి, సోమిడి శ్రీనివాస్, అంబయ్య పాల్గొన్నారు. అలాగ